క్లుప్తంగా

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం



ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

విజయనగరం ఫోర్ట్: ప్రథమ చికిత్సపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో శనివారం ప్రథమ చికిత్సపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆపదలో ఉన్నప్పుడు ప్రథమ చికిత్స చేయడం వల్ల ప్రాణపాయ స్థితిని తప్పించవచ్చునన్నారు. దెబ్బ తగిలినప్పుడు, ఎముకల విరిగినప్పుడు, విద్యుత్ షాక్ తగిలినప్పుడు, పాము కాటు కరిచినప్పుడు ఏవిధంగా ప్రథమ చికిత్స చేయాలో ప్రయోగ పూర్వకంగా చేసి చూపించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం



రామాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న అవనాపు విజయ్ కుటుంబ సభ్యులు

విజయనగరం: విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్, దివంగత వైఎస్సార్‌సీపీ నాయకులు అవనాపు సూరిబాబు 73వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని అవనాపు సూరిబాబు స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మాజీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అవనాపు విజయ్, ఇతర కుటుంబ సభ్యులు సూరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జొన్నగుడ్డిలో రామాలయ నిర్మాణానికి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు, పార్టీ నాయకులు బొద్దు రమణ, నూలు సన్యాసప్పడు, వంకర గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

విజయనగరం క్రైమ్: రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని రోడ్డు సేఫ్టీ ఎన్‌జీవో అధ్యక్షుడు మజ్జి అప్పారావు పేర్కొన్నారు. స్థానిక గురజాడ పబ్లిక్ స్కూల్లో విద్యార్థులకు శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ సాయికుమార్ ప్రథమ చికిత్సపై వివరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రమాణం చేశారు. వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎమ్ శేఖర్, ఉపాధ్యక్షుడు జి.రాంబాబు, కార్యదర్శి సైలాడ శ్రీహరి పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలపై వలంటీర్ల నిరసన



వల్లూరులో ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్లు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని వల్లూరు గ్రామంలో వలంటీర్లు శనివారం నిరసన చేపట్టారు. ఇటీవల వలంటీర్ వ్యవస్థపై పవన్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వలంటీర్లు ప్లకార్డులను పట్టుకొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని, రాజకీయ కక్షతో తమని విమర్శించడం సరికాదన్నారు. పవన్ వ్యాఖ్యలు బాధించాయని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వల్లూరు, మల్యాడ, వల్లూరు, తరిమి వలంటీర్లు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో స్పందించిన దాత



రక్తదానం చేస్తున్న యువకుడు కాళ్ల రాయుడు

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన సాధన యువజన సంఘం సభ్యులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. నెల్లిమర్ల పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో దుర్గ అనే గర్భిణికి అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం కాగా... అరుదుగా లభించడంతో కుటుంబ సభ్యులు సాధన యువజన సేవా సంఘాన్ని ఆశ్రయించారు. స్పందించిన సంఘ సభ్యుడు కాళ్ల రాయుడు ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించడంతో రక్తదాతకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలంటే తమను సంప్రదించాలని సేవా సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ కోరారు.

అర్హతే సంక్షేమ పథకాలకు ప్రామాణికం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- ఏపీ శాసనసభా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పార్టీలకతీతంగా.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని చెప్పారు. శనివారం నగరంలోని 6వ డివిజన్ పరిధి దాసన్నపేట, కాపు వీధి తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, అధికారులతో కలిసి ఆయన ప్రతి ఇంటికీ వెళ్లారు. ప్రభుత్వ పాలన తీరును వివరించారు. అటు రాష్ట్రంలో జరుగుతున్న



5వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కోలగట్ల శ్రావణి తదితరులు

సంక్షేమ పరిపాలనను వివరిస్తూనే.. నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో చేస్తున్న అభివృద్ధిని తెలియజేశారు. ఆయా కుటుంబాలు పొందిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలుసుకుంటూ, స్థానికంగా ఉన్న సమస్యలను ఆరా తీశారు. కాలువలు, రహదారులు, విద్యుత్ సంబంధిత సమస్యలను పలువురు తెలపగా.. వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జోనల్ ఇన్‌చార్జ్ బొద్దాన అప్పారావు, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారు నాయుడు, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్‌చార్జ్‌లు కృష్ణారావు, ఈశ్వరరావు, గురుమూర్తి, పార్టీ నాయకులు శ్రీనివాసరావు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన

విజయనగరం: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. శనివారం 5వ డివిజన్ పరిధి బాబామెట్ట పరిసర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రావణి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాల్లో పొందిన లబ్ధిని వివరిస్తూ.. బుక్‌లెట్లను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నడిపేన శోభార్గవి, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, పలు విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అవనాపు సూరిబాబు జయంతి



దివంగత అవనాపు సూరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు, అభిమానులు

విజయనగరం: విజయనగరం మున్సిపల్ మాజీ చైర్మన్, దివంగత వైఎస్సార్‌సీపీ నాయకుడు అవనాపు సూరిబాబు 73వ జయంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఘన నివాళులర్పించారు. శనివారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా డీసీఎంఎస్ చైర్మన్ అవనాపు భావన, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్‌లు సూరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ తన తండ్రి భౌతికంగా దూరమైనప్పటికీ, వారి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని అన్నారు. తన తండ్రిని అభిమానించి, ఆదరించినట్టే, తనపట్ల కూడా ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు, కార్యకర్తలకు తాను ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు మాజీ చైర్మెన్ కాళ్ల గౌరి శంకర్, సంపత్ రాజు, కాళ్ల ఆనంద్, వంకర గురుమూర్తి, గలావిల్లి గోపి, గాడు భాను, బోని రామారావు, బుగత జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

విజయనగరం ఫోర్ట్: అనుమతుల లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే మండల వ్యవసాయ అధికారి, విజిలెన్స్ సీఐ ఆర్.అప్పలనాయుడు హెచ్చరించారు. నగరంలోని కర్షక రత్న అగ్రో కెమికల్స్ దుకాణాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను తనిఖీ చేశారు. పురుగు మందులకు సంబంధించి రాల్లీస్ కంపెనీకి చెందిన పురుగు మందులకు ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేకపోవడంతో రూ.1,28,224 విలువ గల స్టాక్‌కు విక్రయాలను నిలుపుదల చేశారు. వారంరోజుల్లోగా సర్టిఫికెట్ తేవాలని లేని పక్షంలో దుకాణం సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బ్యాచ్ నెంబర్, ల్యాట్ నెంబర్ చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ పురుషోత్తం, ఏఈవో హేమ తదితరులు పాల్గొన్నారు.



కర్షకరత్నలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్, వ్యవసాయ, పోలీస్ అధికారులు

వేద జ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం



స్వామిజీని సత్కరిస్తున్న ఆలయ అధికారులు

విజయనగరం టౌన్: వేదజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తమ లక్ష్యమని నైమిశారణ్య పీఠాధిపతులు, హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాలబ్రహ్మానంద సరస్వతి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్దనున్న వనంగుడిలో దర్మపథంలో భాగంగా శనివారం దుర్గాసూక్తం ప్రవచనాలను భక్తులకు వివరించారు. అమ్మవారి విశిష్టతను చాటి చెప్పారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయన్ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఆలయ ఈవో కెఎల్.సుధారాణి, సూపర్‌వైజర్ ఏడుకొండలు, రమేష్‌పట్నాయక్, ట్రస్ట్ బోర్డు మెంబర్లు బలివాడ పార్వతి, గంధం లావణ్య, గొర్లె ఉమ, రామ్‌సింగ్ సూరమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఐహెచ్‌ఐపీ పోర్టల్‌లో మలేరియా, డెంగీ వివరాలు

విజయనగరం ఫోర్ట్: మలేరియా, డెంగీ వ్యాధి వివరాలు ఐహెచ్‌ఐపీ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.భాస్కరరావు పేర్కొన్నారు. నగరంలోని జ్యోతి నర్సింగ్ హోమ్, విజయ మెడికల్ సెంటర్, ఆంధ్ర చిల్డ్రన్, ఏజే గ్లోబల్, సూర్య ఆస్పత్రుల్లో సీటీ స్కాన్‌లను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఇక్కడి వివరాలను ప్రతి రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఆస్పత్రుల్లో వసూలు చేసే ఫీజులు వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. నిబంధనల ప్రకారం ఆస్పత్రులను, స్కానింగ్ సెంటర్లను, ల్యాబ్‌లను నిర్వహించాలన్నారు. లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం అనే తెలిపే బోర్డులో ప్రతి స్కానింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేయాలన్నారు. ఎపిడిమాలజిస్టు డాక్టర్ జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సీటీ స్కాన్‌లో తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

'జగనన్న సురక్ష'తో సత్ఫలితాలు

జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు సత్ఫలితాలు అందుతున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇదొక చక్కని వేదికగా మారిందన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



విజయనగరం: జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



నెల్లిమర్ల రూరల్: యువతికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబు, తదితరులు



పూసపాటిరేగ: చింతపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రత్యేక అధికారి శాంతికుమారి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసురావు తదితరులు

గ్రామ సర్వేయర్ల నిరసన

డెంకాడ: భోగాపురం మండలంలోని ముక్కాం గ్రామ సర్వేయర్ ఎర్ని కుమార్‌ను అన్యాయంగా అధికారులు సస్పెండ్ చేశారని మండలంలోని గ్రామ సర్వేయర్లు నిరసన తెలిపారు. ఎర్ని కుమార్ సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. మండలానికి చెందిన గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

భోగాపురం: భోగాపురం సీఐగా బి.వి.వెంకటేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. భోగాపురం పోలీస్‌స్టేషన్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సీసీఎస్ నుంచి ఆయన బదిలీ అయ్యారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న కేకేవీ విజయనాథ్ బదిలీపై వీఆర్ విశాఖపట్నం రేంజ్‌కు వెళ్లారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

పూసపాటిరేగ: మండలంలోని అల్లాడపాలెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. గత ఐదు రోజులు క్రితం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మండల వైస్ ఎంపీపీ అల్లాడ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పూర్తి స్థాయిలో పునురుద్ధరించాలని కోరారు.

టీడీపీ హయాంలో అభివృద్ధి శూన్యం

నెల్లిమర్ల రూరల్: టీడీపీ ప్రభుత్వ హయాంలో పెద బూరాడపేట గ్రామాభివృద్ధి శూన్యమని ఆ గ్రామ వైఎస్సార్‌సీపీ నేతలు మక్కువ వెంకటరమణ, కర్రి సత్యం, కలిగి వెంకటరావు అన్నారు. మండలంలోని పెద బూరాడపేట గ్రామంలో విలేకరులతో వారు శనివారం మాట్లాడారు. ఇటీవల టీడీపీ వర్గీయులు చేసిన ఆరోపణలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మధ్యలోనే వదిలేశారన్నారు. ఇళ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామంటూ అసత్య ఆరోపణలు చేశారని, లబ్ధిదారులను అడిగితే వాస్తవాలు తెలుస్తాయన్నారు. ప్రస్తుతం రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, కళ్లకు కనిపించలేదా! అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసి పేద ప్రజల పొట్టను కొట్టారని గుర్తు చేశారు. టీడీపీ నాయకుల తీరు పై గ్రామ ప్రజలే తిడుతున్నారని సిగ్గు తెచ్చుకోవాలని హితవు పలికారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.

బీఎస్‌రావుకు ఘన నివాళి

విజయనగరం పూల్‌బాగ్: నిరంతర చైతన్య శీలి, ఆదర్శ విద్యావేత్త, శ్రీ చైతన్య సంస్థల వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ బీఎస్ రావు అకాల మరణం చెందడంతో స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విజయనగరం 1 బ్రాంచ్‌లో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనాన్ని పాటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రాంతీయ పర్య వేక్షకులు వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు, డీన్ సత్యనారాయణ,సాయి కిషోర్, సూర్య చంద్ర,పావని తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ

విజయనగరం పూల్‌బాగ్: జిల్లాలో విద్యారంగ అభివృద్ధి కోసం జరగబోయే విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర లోగోను ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రామ్మోహన్‌రావు, డి.రాము, బి.చిన బాబు, రామకృష్ణ ,లావణ్య, హర్ష పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

భోగాపురం: మండలంలోని బోయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఇటీవల బదిలీపై మెట్టసబ్బన్నపేట వెళ్లిన సాధనాల దుర్గా శ్రీనివాసరావును పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు. శ్రీనివాసరావు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. హెచ్‌ఎం డి.పద్మావతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకుస్థాపన మాసోత్సవంతో మరింత అభివృద్ధి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కోలగట్ల తదితరులు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరంలో శంకుస్థాపన మహోత్సవంలో చేపడుతున్న నూతన కార్యక్రమాలతో మరింత అభివృద్ధి చెందనుందని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చెప్పారు. గత నాలుగేళ్లలో శత, ద్విశత శంకుస్థాపనలతో పాటు వివిధ గ్రాంట్‌ల కింద మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులతో నగర రూపురేఖలు మారాయన్నారు. తాజాగా చేపడుతున్న పనులతో ఆయా ప్రాంతాల్లో సమస్యలు తీరి ప్రజలు ఆనందంగా ఉంటారన్నారు. శనివారం నగరంలోని 19, 21 డివిజన్‌లలో రూ. 32 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపనలు చేశారు. మేయరు వెంపడాపు విజయలక్ష్మి, 19 డివిజన్ లంక పట్నంలోనూ, 21వ డివిజన్‌లోని అరకాల గెడ్డ వీధి, బింగి వీధులలో అభివృద్ధి పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ కనకల నాగవల్లి, డివిజన్ అధ్యక్షుడు కనకల గిరి, 19వ డివిజన్ కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ ఆవునాపు లక్ష్మణరావు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కాళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

కేఎస్ తిలక్ స్ఫూర్తిప్రదాత



ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, తదితరులు

- నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

విజయనగరం: స్వాతంత్ర సమరయోధుడు కేఎస్ తిలక్ స్ఫూర్తి ప్రదాత అని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. పట్టణంలోని కంటోన్మెంట్ ఆఫీసర్స్ క్లబ్‌లో తిలక్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ శ్రావణి పలువురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కందాళ సుబ్రహ్మణ్య తిలక్ విజయనగరం మొదటి లోక్‌సభ సభ్యునిగా, స్వాతంత్ర సమరయోధునిగా, నిరాడంబర వ్యక్తిగా, సోషలిస్టు పార్టీ నేతగా ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ విజయనగరం శాఖ చైర్మన్ కేఆర్‌డీ ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ ఎలిశెట్టి సురేష్‌లను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు, తిలక్ ఫౌండేషన్ అధ్యక్షుడు నాలుగెస్సుల రాజు, కార్యదర్శి కందాల సాయిబాబా, కోశాధికారి కె. రామకృష్ణ లతో పాటు ఫౌండేషన్ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

- ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

నెల్లిమర్ల రూరల్: ఇళ్లు లేని నిరుపేదలకు సొంతంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గరికిపేట జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. పునాది స్థాయిలో ఉన్న లబ్ధిదారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణాలకు అవసరమైన వనరులను ప్రభుత్వం కల్పిస్తుందని అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డీఈ మురళీమోహన్, ఏఈ పవన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

రహదారి భద్రతా నియమాలు పాటించాలి



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ లోవరాజు

విజయనగరం క్రైమ్: ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ లోవరాజు సూచించారు. స్థానిక కోట జంక్షన్ వద్ద ఆటోడ్రైవర్లకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో ఎక్కే ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. మోటారు వెహికల్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఆటోలను స్టాండ్‌లలో నిలపాలన్నారు. ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సు, వాహనాల కాగితాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం సేవించవద్దని, ప్రమాదాలకు కారణం కావదన్నారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, సురక్షితంగా వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నెల్లిమర్ల రూరల్: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట 19వ వార్డులో సీసీ రహదారుల నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. నగర పంచాయతీ వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, వార్డు కౌన్సిలర్ తుమ్ము భారతి తదితరులు కొబ్బరికాయలు కొట్టి రహదారి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చొరవతో రహదారి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరయ్యాయన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా నగర పంచాయతీలో సీసీ రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్లి శ్రీను, పోలుబోతు నారాయణమూర్తి, తుమ్ము నారాయణమూర్తి, పొంద్రంకి సత్యన్నారాయణ, నల్లి శేఖర్, వెంకటరమణ, సన్ని బాబు, ముత్యాలనాయుడు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



జరజాపుపేట 19వ వార్డులో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

రోడ్డు సేఫ్టీపై అవగాహన

విజయనగరం పూల్‌బాగ్: స్థానిక గురజాడ పాఠశాలలో విజయనగరం జిల్లా రోడ్డు సేఫ్టీ ఎన్‌జీవో ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో హైస్కూలు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సహాయం చేయండి. రూ.5000 నగదు బహుమతి, ప్రశంసాపత్రాన్ని ప్రభుత్వం నుంచి పొందండి అని విద్యార్థులకు సూచించారు.